


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఏప్రిల్ 8, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



## కేసులు ఎత్తేయండి

### హెచ్‌సీయూ విద్యార్థులపై భట్టి ఆదేశం

**హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం**

**వీసీ హామీ ఇస్తే వర్సిటీ నుంచి పోలీసు బలగాలు వెనక్కి: మంత్రుల కమిటీ**

**ఆ 400 ఎకరాల్లో బందోబస్తు యథాతథం**

**అధ్యాపకులు, విద్యార్థులను అక్కడ 'సర్వే'కు అనుమతించేది లేదు**

**మంత్రుల కమిటీతో యూహెచ్‌టీఏ, పౌరసమాజ ప్రతినిధులు సమావేశం**

హైదరాబాద్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసు అధికారులను ఆదేశించారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ క్రమంలో న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయవలసిందిగా న్యాయశాఖ అధికారులను ఆదేశించారు. కంచ గచ్చిబౌలి భూముల వివాదానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన

(మిగతా 2వ పేజీలో)

## మండే మంటలు



**భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా భీకర నష్టాల్లో సూచీలు**

**14.10 లక్షల కోట్లు కరిగిపోయిన మదుపరుల సంపద**

**ఒక్కరోజే సెన్సెక్స్ 2,227, నిఫ్టీ 743 పాయింట్లు క్షీణత**

**ఇంట్రా-డేలో 3,940.. 1,161 పాయింట్లు పతనం**

**14.10 లక్షల కోట్లు కరిగిపోయిన మదుపరుల సంపద**

**ఒకానొక దశలో రూ.20.16 లక్షల కోట్లు ఆవిరి**

**మెటల్, రియల్టీ, కమోడిటీ, ఇండస్ట్రియల్ షేర్లు కుదేలు**

ముంబై,ఏప్రిల్7 : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. మండే మంటలతో భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం మిశ్రమంగా మొదలయిన సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ప్రారంభం కాగా, బ్యాంక్ నిఫ్టీ, బ్యాంకెక్స్, ఫిన్ నిఫ్టీ స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. అయితే అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో నిమిషాల వ్యవధిలో మార్కెట్లు పతనం ప్రారంభమైంది. అదే కొనసాగి చివరికి భారీ స్థాయిలో ఇండెక్సులు కింద పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లన్నీ నష్టాలు నమోదు చేయగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మార్కెట్లు- ముగిసే వారాంతానికి సెన్సెక్స్ 930.67 పాయింట్లు-, నిఫ్టీ భారీగా 345.65 పాయింట్లు-, బ్యాంక్ నిఫ్టీ స్వల్పంగా 94.65 పాయింట్లు కోల్పోయాయి. అటు ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లో ముగిశాయి. జపాన్ నిక్కీ భారీగా 2.67 శాతం నష్టంతో ముగియగా, హాంకాంగ్ హాంగె సెంగ్ 1.55 శాతం నష్టంతో ముగిశాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. రికార్డు స్థాయిలో సెన్సెక్స్ 3వేల పాయింట్లు- పతనం కాగా.. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

(మిగతా 2వ పేజీలో)

దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. భారతీయ బెంచ్ మార్క్ ఈక్విటీ సూచీలు కౌంటర్లలో విస్తృత స్థాయి అమ్మకాలతో వరుసగా మూడో సెషన్ లో తీవ్ర నష్టాల్లో స్థిరపడ్డాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 2226.79 పాయింట్లు (2.95 శాతం) క్షీణించి 73,137.90 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 కూడా 742.85 పాయింట్లు (3.24 శాతం) నష్టంతో 22,161.60 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ లోని మొత్తం 30 షేర్లు నష్టాల్లోనే స్థిరపడగా టాటా స్టీల్ అత్యధికంగా 7.16 శాతం నష్టపోయింది.



## నూతన ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం

::: మరోరోజు ప్రమాణస్వీకారం చేయనున్న దాసోజు



## తెలంగాణలో వచ్చే 3 రోజులు వర్షాలు!

## గ్యాస్ సిలిండర్‌కు 50 పెంపు

**మరోమారు వాతలు పెట్టిన కేంద్రం**

**పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాలు అదనం**



న్యూఢిల్లీ,ఏప్రిల్ 7 : పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్దిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)



## కంచ గచ్చిబౌలి భూ వివాదంపై 24కు విచారణ వాయిదా

హైదరాబాద్, ఏప్రిల్7 : హెచ్‌సీయూ భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా

(మిగతా 2వ పేజీలో)



## వైభవంగా రామయ్య పట్టాభిషేకం



## తరాలు మారుతున్న పుట్టుకొస్తున్న బీసీ ఉద్యమాల సంఘాలు

# బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాలేదు.!

**50 సంవత్సరాలుగా బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రావడం లేదు.! బీసీ సామాజిక వర్గాలు నేటికీ ఎందుకు బలపడలేదు.!**

- **బీసీల నినాదం ఎత్తుకున్న నాయకులు- కుల సంఘాల ఐక్యత కోరుకున్న నాయకులే ఆర్థికంగా బలపడ్డట్టు చరిత్ర చెబుతుంది నిజం కాదా.!**
- **బీసీ కులవృత్తుల ను నమ్ముకొని బతుకుతున్న ఏ బిసి సంఘం బలపడ్డట్టు చరిత్రలో లేదు.. చరిత్ర చెబుతున్న నిజం.!**



తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమాలు చేపడుతూ తరాలు మారుతున్న బీసీల తలరాత మారలేదు ఏనాడు.! నాటి నుంచి.. నేటి వరకు తెలంగాణలో బిసి నినాదం ఎత్తుకున్న నాయకులే ఆర్థికంగా బలపడ్డారే తప్ప.. బీసీ సామాజిక వర్గలు, బీసీ కులవృత్తుల సంఘాలు, ఏనాడు బలపడలేదు..! నాటి నుంచి నేటి వరకు బీసీల ఐక్యతకు, బీసీల రాజ్యాధికారం కోసం,! కుల సంఘాల ఐక్యత కోసం.! ఎంతోమంది నేతలు తమ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు, కానీ బీసీ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు స్థానిక ఎన్నికల నుంచి, పార్లమెంటు ఎన్నికలకు, అసెంబ్లీ ఎన్నికలకు, ఎమ్మెల్సీ ఎన్నికలకు, ఉద్యమాలు చేస్తున్నారే కానీ నేటికీ వారే ఆర్థికంగా బలపడ్డారే తప్ప, బీసీ వర్గాలు, బిసి లలో ఏ కుల సంఘాలు నేటికీ బలపడకపోవడం కారణం ఏంది.!

బీసీ ఉద్యమాల పేరుతో బీసీ సంఘాలు ఏర్పాటు చేసి, కుల సంఘాలు ఏర్పాటు చేసి, ఆర్థికంగా బలపడి రాజ్యసభ, ఎమ్మెల్సీ ,ఎమ్మెల్యే సీట్లు సంపాదించిన బిసి నాయకులు, ఉన్నారు వాటికోసం మరికొంతమంది ప్రయత్నిస్తున్నారని బీసీ సమాజం గమనిస్తుంది.!

నేటికీ కూడా బీసీ ఉద్యమాలు బీసీ నినాదాలతో కొత్తగా బిసి నాయకులు, బిసి ఫెడరేషన్ లు, బీసీ సంఘాలు, పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బీసీ సంఘాలు బీసీ సమాజం ఎవరిని నమ్మాలి.! ఎవరితో నడవాలి.! బిసి రాజ్యాధికారం ఎలా సాధించాలి.!

తెలంగాణలో 50 సంవత్సరాలుగా బీసీ నినాదం ఎత్తుకున్న నాయకులు సాధించింది ఏమిటి.! సంపాదించింది ఏమిటి.! తెలంగాణ రాష్ట్రంలో కొన్ని బీసీ సంఘాలు తమ పూట గడవడం కోసమే పెట్టినట్లు కనిపిస్తుంది.! బిసి రాజ్యాధికారం కోసం అన్ని సంఘాలు కలిసి పని చేయలేరా...! బీసీ రాజ్యాధికారం సాధించలేరా..!!

బీసీ ఉద్యమాలు కుల సంఘాల చుట్టూ తిరుగుతున్న తీరు.! ఒక బీసీ సంఘాన్ని నాయకత్వం వహిస్తున్న నాయకుని చుట్టూ.! ఆ బీసీ సంఘం లో ఆ కులానికి సంబంధించిన వారే గ్రామీణ స్థాయిలో కూడా వాళ్లే ఉంటారు, ఎన్నో బీసీ సంక్షేమ సంఘాలలో ఒక నాయకుడు గౌడ్స్ అయితే రాష్ట్ర స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు గౌడ్ లు ప్రాతినిధ్యం వహిస్తారు. మరొక సంక్షేమ సంఘానికి పద్మశాలీ నాయకుడు ఉంటే ఇక్కడ కూడా అదే పరిస్థితి, ఇలా చెప్పుకుంటూ పోతే, యాదవ సంఘాలు, ముదిరాజుల సంఘాలు, సగర సంఘాలు, రజక సంఘాలు, గంగపుత్ర సంఘాలు, నాయి బ్రాహ్మణ సంఘాలు, ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి కులం ఒక కులం నాయకుడిని వెంటే ఉంటుంది, వెంటే తిరుగుతుంది.!

**బీసీ రాజ్యాధికారం కోసం.**
**అన్ని కులాలు కలిసి పనిచేస్తారా.!**
**కాలయాపన చేస్తారా.! తమా..**
**సొంత స్వలాభం కోసం పనిచేస్తారా..!**

**బీసీ రాజ్యాధికారం కావాలంటే.**

**బీసీ సంఘాలు ఏకం కావాలి.!**
**రాజ్యాధికారం సాధించాలి.!**



**బిసి ఉద్యమ నాయకులు**
**యాదాద్రి భువనగిరి**
**జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి గొల్లూరి గణేష్ సాగర్**

# ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

**కంచెగచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్**

**హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహారణ**

**పోలీసులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి**

**టీచర్స్ అసోసియేష్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ**



హైదరాబాద్,ఏప్రిల్ 7 : కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే పక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ- ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు.

# వైభవంగా రామయ్య పట్టాభిషేకం

హైదరాబాద్, ఏప్రిల్7 : భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. ఆదివారం భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంగ కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలను గవర్నర్ సమర్పించారు. పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటం ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారమాచంద్రయ్య భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు. మహా పట్టాభిషేక మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆ రామయ్య పట్టాభిషేకాన్ని వీక్షించి పునీతులయ్యారు. రాత్రికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు.



# నూతన ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం

## మరోరోజు ప్రమాణస్వీకారం చేయనున్న దాసోజు

హైదరాబాద్, ఏప్రిల్7 : తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలచేత సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్‌రెడ్డి, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, మల్కా కొమురయ్య, అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలాగే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీగా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వానికి, గెలిపించిన ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్‌సీయూ భూములు అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు.

# మార్కెట్లో మండే మంటలు

ప్రతీకార సుంకాలతో పాటు అమెరికా స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పతనమయ్యాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. హాంకాంగ్, చైనా మార్కెట్లు- దాదాపు 10శాతం పతనమ్యాయి. ఈ భయాలు దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ క్రమంలోనే సోమవారం ప్రారంభంలోనే సెన్సెక్స్ 3వేల పాయింట్లుకుపైగా పతనమైంది. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా తగ్గింది.ఏప్రిల్ 4న బీఎస్ఈలో జాబితా అయిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.4,03,34,886.46 కోట్లు- ఉండగా.. నేడు మార్కెట్లు ప్రారంభమైన కొద్దిసేపటికి రూ.3,83,95,173.56 కోట్లకు తగ్గింది. ప్రారంభంలోనే పెట్టుబడిదారుల మూలధనం రూ.19,39,712.9 కోట్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్‌లో భారతి ఎయిర్టెల్ మాత్రమే గ్రీన్ జోన్‌లో ఉంది. కానీ, కేవలం ఒకశాతం కంటే తక్కువగానే పెరిగింది. మరో వైపు ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ భారీ నష్టాలను చవిచూశాయి. బీఎస్ఈలో 2289 షేర్లు గోద్రెజ్ కన్స్యూమర్, -టె-ంట్ ఫార్మా మాత్రమే లాభాల్లో ఉండగా.. -టె-ంట్, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఓఎన్‌జీసీ, హెచ్‌సీఎల్ -టె-క్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, జియో ఫైనాన్స్, హీరో మోటోకార్ప్, అదానీ పోర్ట్స్ భారీగా నష్టాల్లో కొనసాగుతున్నాయి.

# యూపీలో ఏం జరుగుతోంది?

## ::: సుప్రీంకోర్టు ఆగ్రహం



న్యూఢిల్లీ: ఉత్తర్ ప్రదేశ్ పోలీసుల తీరుపై దేశ అత్యున్నత న్యాయం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సివిల్ కేసుల్ని క్రిమినల్ కేసులుగా నమోదు చేయడంపై సుప్రీంకోర్టు మండిపడింది. యూపీలో చట్టాన్ని అతిక్రమించే చర్యలే ప్రతిరోజూ కనిపిస్తున్నాయంటూ ఘాటుగా వ్యాఖ్యానించింది. ఓ వ్యక్తి తాను తిరిగి తీసుకున్న నగదును ఇవ్వకపోవడంతో అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు యూపీ పోలీసులు. ఈ కేసులో సుప్రీంకోర్టులో విచారణకు రావడంతో అసలు యూపీలో ఏం జరుగుతుందని సూటిగా ప్రశ్నించింది సీజేఐ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం. 'ఇదొక సివిల్ కేసు.. దీన్ని క్రిమినల్ కేసు కింద ఎందుకు ఫైల్ చేశారు. యూపీ పోలీసుల తీరు ఎంతమాత్రం సహేతుకం కాదు. సివిల్ నేపథ్యం ఉన్న కేసుల్ని క్రిమినల్ కేసుగా ఎందుకు మార్చి రాశారు. చట్ట ప్రకారం ఇది సరైనది కాదు. ఒక మనిషి దగ్గర తీసుకున్న డబ్బును తీసుకున్న వ్యక్తి తిరిగి ఇవ్వలేని పక్షంలో అది క్రిమినల్ కేసులోకి రాదు యూపీలో ప్రతీరోజూ చాలా వరకూ ఈ తరహా కేసులే కనిపిస్తున్నాయి. సివిల్ కేసుల్ని తీసుకొచ్చి క్రిమినల్ కేసుల కింద ఎలా ఫైల్ చేస్తారు. ఇది కంప్లీట్ గా చట్టాన్ని అతిక్రమించడమే' అని ధర్మాసనం చురకలు అంటించింది.

# గ్యాస్ సిలిండర్‌కు 50 పెంపు

గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ జ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. పెరుగుదల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని పెట్టు-బడిదారులు భావిస్తున్నారు. ఎందుకంటే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు. సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఇది ఇఈర, ఐఈర మరియు ఒక్షఈ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీల లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. అందుకనే ఆయా కంపెనీల షేర్ ధరలు పడిపోయాయి.

# కంచ గచ్చిబౌలి భూ వివాదంపై 24కు విచారణ వాయిదా

ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9,10, 11న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు






## బాల్యం వెంకటాచలపతికి అభినందనల వెల్లువ.

### చలపతి కార్యసాధకుడు-చెక్క నరసింహ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా విజయం సాధించిన బాల్యం వెంకటాచలపతికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గాలలోని వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు, చిన్ననాటి మిత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నేతలు అభినందనలతో ముంచెత్తుతున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రమతో పనిచేసి ప్రజల మనసును గెలుపొందిన వాడు నిజమైన కార్యసాధకుడని అన్నారు.బాల్యం వెంకట చలపతి ఉన్న అనుభవం, కృషి, పట్టుదల పదిమందికి ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విలువైన న్యాయమైన ఆయన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు వీలుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు చిక్క నరసింహ, మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఆవుల యేసు, షాది ఖానా చైర్మన్ ఎండి కరీం, మాజీ చైర్మన్ అజీజ్ పాషా, ఎం జంగయ్య, గోవర్ధన్, శ్రీనివాస్, జిల్లా కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు తిరందాసు ధనుంజయ్, యువ మోర్చా రాష్ట్ర నాయకులు సాగర్ల లింగయ్య, తదితర ప్రముఖ నాయకులు, అధికారులు, మిత్రులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు



## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం:

కల్వకుర్తి ఏప్రిల్ వార్త మిర్రర్ ప్రతినిధి:- నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం వెంకటాపూర్, తాండ గ్రామాలలో బిజెపి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి 46వ దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ గ్రామాలలో పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు బండేల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ దేశంలోని బలమైన సిద్ధాంతాలు, నిబద్ధత కార్యకర్తలను కలిగి ఉన్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ దేశంలో మూడవ సారి అధికారంలోకి రావడం జరిగిందని ఆయన అన్నారు. మోడీ పాలనలో దేశ ప్రజలు ఎంతో సురక్షితంగా, అభివృద్ధి దశలో ముందుకు సాగుతూ, ప్రపంచ దేశాలు మన దేశం వైపు చూస్తున్నాయని దేశ ఔన్నత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేసిన మోడీ నాయకత్వాన్ని కొనియాడాడు. అదే విధంగా స్థానిక ఎన్నికల్లో బిజెపి ప్రభంజనం సృష్టించబోతుందని అదేవిధంగా కార్యకర్తలు చురుకుగా పార్టీ ఆదేశాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండెల రాంచంద్రారెడ్డి,బూత్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి కంకణాల కరుణ,భాస్కర్ రెడ్డి, రాంరెడ్డి, నర్సింహారెడ్డి,జగపతి బాబు, చంద్రయ్య,లింగమయ్య గ్రామ భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో 5 ఫిర్యాదులు

మిర్యాలగూడ , ఏప్రిల్ 7:- (వార్త మిర్రర్)మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సుమారు ఐదు ఫిర్యాదులు వచ్చాయని సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.శ్రీనివాస్ శర్మ తెలిపారు. అనంతరం ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబుకు 4, విద్యుత్ సబ్ ఇంజనీర్ నవీన్లకు అందజేసినట్టు ఆయన తెలిపారు. ప్రజావాణిలో ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, మిర్యాలగూడ, దామరచర్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్లు రేఖల మమత, ఎన్. చంద్రకళ, హార్టికల్చర్ ఆఫీసర్ ఎస్కె నసీమ మెహరిన్, ఆర్ అండ్ బి ఎంబి బేగ్, మోతిలాల్, ఎఇఇ మానస, మునిసిపల్ జెఎ శంకర్ లు పాల్గొన్నారు.



## శ్రీరామనవమి సందర్భంగా సిలార్ పల్లిలో శ్రీరామదాసు నాటక ప్రదర్శన

కల్వకుర్తి ఏప్రిల్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మున్సిపల్ 6 వ వార్డ్ సిల్లారపల్లిలో శ్రీరామదాసు వీధి నాటకం నిర్వహించిన గ్రామస్తులు అంతరించిపోతున్నటువంటి వీధి నాటకాలను మళ్లీ ప్రోత్సహిస్తూ ప్రతి గ్రామాలలో నిర్వహించాలని టీవీలో సినిమా థియేటర్లు అధికం కావడంతో వీధి నాటకాలు అంతరించిపోవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వీధి నాటకాలను ప్రోత్సహిస్తూ వారికి ప్రత్యేక గుర్తింపు అందించాలని నాటకా కళాకారులు కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పుట్ట జంగయ్య పుట్ట అంజనేయ కడారి అంజయ్య పుట్ట శ్రీనివాసులు కుంభం కృష్ణయ్య పుట్ట వెంకటయ్య దాసరి మల్లయ్య కుందారపు శ్రీను జాజాల శివ వావిళ్ళ వెంకటయ్య కుంభం వెంకటస్వామి జట్టపు మల్లయ్య బండారు శివ కడారి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి

### మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర రాజు

మిర్యాలగూడ ఏప్రిల్ 7:- (వార్త మిర్రర్) జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని, తద్వారా ప్రాణదాతలు కావాలని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత అపోహలు మాని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ జన్మదినం సందర్భంగా సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద జనయేత్రి జాతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మెగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. డిఎస్పి రక్తదాతలకు అభినందనలు తెలిపి మాట్లాడుతూ జిల్లాలో రక్తం కొరతను అధిగమించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చరు. జిల్లాలో ఎనీమియా, తలసేమియా, సికిల్‌సెల్ వంటి సమస్యలున్నాయని,మీ అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించేందుకు సరిపడా నిల్వలు లేవని అన్నారు. జిల్లాలో రక్తకొరత తీరాలంటే అపోహలు విడనాడి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో సుమారు 40 మంది రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. రక్తదాన కార్యక్రమంలో పురుషులతో పాటు మహిళలు పాల్గొనడం ఆనందంగా ఉందని, ఇదే స్ఫూర్తితో ఆరోగ్యవంతులైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చని తెలిపారు. అనంతరం రక్తదాతలకు ప్రసంశాపత్రాలు అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మునీర్ అహ్మద్ కు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఫౌండేషన్ కార్యాలయానికి చేరుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారానికి తనవంతు ప్రయత్నం



చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య, నాగార్జున డిగ్రీ పీజీ కళాశాలల అధినేత ఆనుముల మధుసూదన్ రెడ్డి, ఫౌండేషన్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు అహ్మద్, డాక్టర్ బాలాజీ, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ ఖాన్, నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ మెంబర్ దయాకర్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా ఉప్పల యాదగిరి రెడ్డి

కాప్రా,వార్త మిర్రర్,ఏప్రిల్ 07:కుషాయిగూడ లోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ గా ఉప్పల యాదగిరి రెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్ స్పెక్టర్ ప్రణీత్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. నాలుగవసారి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఉప్పల యాదగిరి రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.గతంలో ఆలయ అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు.సాంప్రదాయాల ప్రకారం అన్ని పండుగలు,కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మఠం వీరేశం,ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి,నాయకులు సప్పిడి శ్రీనివాస్ రెడ్డి,ఫౌండర్ సభ్యులు పల్లె సురేందర్ రెడ్డి,భద్రారెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, నాయకులు సింగిరెడ్డి వెంకటరెడ్డి,శశిధర్ రెడ్డి,సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గంప కృష్ణ,సారా వినోద్,తిరుమలేష్,చింతల బుచ్చిరెడ్డి,కొమురెల్లి సుధాకర్ రెడ్డి,ములుగు బసంత్ రెడ్డి, పెద్ది నాగరాజు,ములుగు శ్రీకాంత్ రెడ్డి,చల్లా వెంకటేష్,రాజు, భూపతి వెంకటేష్ గుప్తా,ఆలయ అర్చకులు లక్ష్మణ చార్యులు, రమణా చార్యులు, నారాయణ చార్యులు, వేణుగోపాలచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో ఈనెల 8 నుంచి 22 వరకు పోషణ పక్షం

### ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ మమత



మిర్యాలగూడ ఏప్రిల్ 7:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ పక్షం - 2025 కార్యక్రమాలను ఈ నెల 8 నుండి 22 వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో విధిగా నిర్వహించాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లను సోమవారం ఆదేశించారు. పోషణ పక్షం -2025 లో నిర్వహించవలసిన వివిధ రకాల కార్యక్రమాలను 4 ప్రతిపాదిత థీమ్ లుగా , నిర్వహించాలన్నారు.మొదటి 1000 రోజులపై దృష్టి సారించాలని, లబ్దిదారుల మాడ్యుల్ ను ప్రజాదరణ పొందాలన్నారు. సిఎంఎం, ఎస్-ఎస్ఎఫ్పి మాడ్యూల్ అమలు ద్వారా పోషకాహార లోపం నివారించాలని ఆమె అన్నారు.పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి మార్చేందుకు థీమ్ లను అనుసరించి వివిధ రకాల కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, భాగస్వామ్య ప్రభుత్వ శాఖలతో వివిధ కార్యక్రమాల నిర్వహణను సమన్వయం చేసుకోవాలని, పోషకాహార సూచికలను మెరుగుపరచడం కోసం ప్రాజెక్ట్ పరిధిలో పోషకాహార కేంద్రీకృత అవగాహనను తీసుకువచ్చి జనచైతన్యం కలిగించాలని కోరారు. ఎప్పటిలాగే పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## పోలీస్ పెట్రోలింగ్ లో పట్టుబడ్డ ఇసుక లారీ

మిర్యాలగూడ ఏప్రిల్ 7:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం అద్దంకి నార్కెట్ పల్లి రహదారిపై రూరల్ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సోమవారం ఉదయం 10 గంటలకు కిష్టాపురం గ్రామ సమీపంలోని ధాభాల వద్ద లారీ టిఎస్ 05 యుడి 1225 నెంబరు గలది అధిక ఇసుక లోడుతో పెట్రోలింగ్ సిబ్బందిని చూసి అతివేగంగా వెళుతుండగా లారీని ఆపి డ్రైవర్ తో అతని వివరాలు, ఇసుకకు సంబంధించిన పత్రాలను అడగగా అతని పేరు బత్తుల రాజు నివాసం బొగ్గుల ధోనా గ్రామం డిండి మండలమని తెలిపాడన్నారు. తన లారీ యజమాని పేరు రాచకొండ నగేష్ గౌడ్ నివాసం నల్గొండ పట్టణమని తెలిపాడన్నారు. అతని వద్ద ఇసుకలోడుకు సంబంధించిన ఎటువంటి పత్రాలు లేవని తెలపగా అట్టి ఇసుకలోడు లారీని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.



## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 7

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం సింగారావుపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు పుప్పాల రాజిరెడ్డి జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పుప్పాల రాజారెడ్డి మాట్లాడుతూ.. జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్ కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పుప్పాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మూడపెల్లి వేణు, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు కోరేపు రమేష్, సీనియర్ కార్యకర్త శంకర్, రాజు, శివ, భూమేష్, భరత్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిత్యావసర సరుకుల పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 7

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం కు చెందిన ప్రముఖ జర్నలిస్ట్ సామజిక సేవకులు కడకుంట్ల జగదీశ్వర్-శ్వేత దంపతుల వివాహ వార్షికోత్సవం ను పురష్కరించుకుని మండలంలోని వస్తాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయి మరియు భర్త మరణంతో పూర్తిగా దిక్కుతోచని స్థితిలో ఉన్న సంకే లక్ష్మి ఇద్దరు పిల్లలతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆమె కు నిత్యావసర సరుకులు 25 కిలోల బియ్యం బస్తా మరియు కూరగాయలు, నూనె తదితర వస్తువులు పంపిణి చేశారు. వేడుకల పేరా డబ్బులు వృద చేసే బదులు వాటిని అవసరం ఉన్న వారికి అందించినచో వారికి సహాయం అందించిన వారము అవుతాం అని, ఆదిశగా అందరూ ఆలోచించాలని అయన పిలుపునిచ్చారు. అయనతోపాటు తిరుమల శంకర్, యాచమనేనికిరణ్ రావు, చింతకుంట సాయికుమార్, మాజీ ఉపసర్పంచ్ ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 7రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ బిజెపి జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ బిజెపి అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశమే ముందు ఆ తర్వాతే దేహమైన, కుటుంబమైనా అనే సిద్ధాంతంతో అంత్యోదయమే లక్ష్యమై, మాజీ ప్రధాని వాజపేయి నుండి నేటి ప్రధాని మోడీ వరకు వికసిత భారతమే లక్ష్యంగా పనిచేస్తూ పార్టీ ముందుకు వెళ్తుందని, పార్టీ ఎదుగుదలలో కార్యకర్తల కృషి మరువలేనిది అని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, బూత్ అధ్యక్షులు ఎనుగందుల రాకేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తోగిటి లక్ష్మీనారాయణ, యువ మోర్చా అధ్యక్షులు పడిగెల హరీష్, సీనియర్ నాయకులు పాలడుగు రామన్న, శివనీతి కిష్టయ్య, దొంగ లింగారెడ్డి, సద్ది మైపాల్ రెడ్డి, పాలడుగు లింగారెడ్డి, పాలడుగు ప్రసాద్, దేశవేణి శ్రీనివాస్, కిష్టగౌడ్, సత్తన్న, శివనీతి అమరేందర్, మహేష్, గంగారాం, అరవింద్, నవీన్, రమేష్, పరమేష్, కృష్ణ, శివ, తదిరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.

## ప్రజావాణి ఫిర్యాదులు :40

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 7

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 40 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆర్డీఓలు మధు సుధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ హకీమ్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బొబ్బిళ్ళ కాళేశ్వర్ - జ్యోతి దంపతుల వివాహ వార్షికోత్సవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 7

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీరామ కూరగాయల మార్కెట్ ఉపాధ్యక్షుడు బొబ్బిళ్ళ కాళేశ్వర్ - జ్యోతి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి మిత్రులు, సోదరులు, అభిమానులు వారి నివాస గృహంలో కేక్ కట్ చేపించి శాలువా తో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా ద్వారా కూడా వారి యొక్క మిత్రులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ట్రంప్ సుంకాల ప్రకటనను వెనక్కి తీసుకుంటున్నారా? వైట్ హౌస్ ప్రకటన ఏంటి?

చైనా వస్తువులపై సుంకాలు విధించడం ద్వారా అమెరికా ఏకపక్షంగా వ్యవహరిస్తోందని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అస్థిరపరుస్తోందని చైనా సోమవారం ఆరోపించింది. అమెరికా ఈ సుంకాల విధానం అంతర్జాతీయ వాణిజ్య నియమాలను విస్మరించడమే. ఇది ప్రపంచంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని..అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన సుంకాల ప్రకటన ప్రపంచవ్యాప్తంగా తీవ్ర కలకలం సృష్టించింది. ట్రంప్ 180 దేశాలపై సుంకాలను పెంచారు. దీని కారణంగా స్టాక్ మార్కెట్ అల్లకల్లోలం అయ్యింది. ఇన్వెస్టర్లు లక్షల కోట్ల రూపాయలు నష్టాలు చూవి చూడాల్సి వచ్చింది. ఇంతలో సోమవారం ట్రంప్ సుంకాల విధానాన్ని 90 రోజుల పాటు కొనసాగించాలని ఆలోచిస్తున్నారనే వార్తలు వ్యాపించాయి.చైనా తప్ప మిగతా దేశాలన్నింటికీ 90 రోజుల పాటు సుంకాలను నిలిపివేయాలని ట్రంప్ పరిశీలిస్తున్నారని పుకార్లు వ్యాపించాయి. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ పుకారు రాష్ట్రపతి అత్యున్నత ఆర్థిక సలహాదారుడిని ఉటంకిస్తూ వ్యాపించింది. ఇప్పుడు దీనిపై వైట్ హౌస్ నుండి ఒక ప్రకటన వచ్చింది. ఈ పుకార్లలో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. 90 రోజుల టారిఫ్ హోల్డ్ గురించి ఏదైనా చర్చ బూటకమని వైట్ హౌస్ %జచీదీజ%కి తెలిపింది.భారత స్టాక్ మార్కెట్ పై ట్రంప్ సుంకాల ప్రభావం:ట్రంప్ సుంకాల ప్రభావం ప్రపంచ స్టాక్ మార్కెట్లలో కనిపిస్తోంది. భారతదేశం కూడా దీనికి అతీతం కాదు. వారంలోని మొదటి ట్రేడింగ్ రోజున భారత స్టాక్ మార్కెట్ భారీ క్షీణతను చూసింది. సెన్సెక్స్ 3000 పాయింట్లకు పైగా, నిఫ్టీ 1000 పాయింట్లకు పైగా పడిపోయాయి. బిఎస్ఇలో నిఫ్టీ 3.24 శాతం తగ్గి రూ.22,161.60 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 2.95 శాతం తగ్గి రూ.73,137.90 వద్ద ముగిసింది.అమెరికాపై చైనా ఆగ్రహం..చైనా వస్తువులపై సుంకాలు విధించడం ద్వారా అమెరికా ఏకపక్షంగా వ్యవహరిస్తోందని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అస్థిరపరుస్తోందని చైనా సోమవారం ఆరోపించింది. అమెరికా ఈ సుంకాల విధానం అంతర్జాతీయ వాణిజ్య నియమాలను విస్మరించడమే. ఇది ప్రపంచంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. చైనా వస్తువులపై ట్రంప్ 34 శాతం అదనపు సుంకాన్ని ప్రకటించారు. అమెరికాకు ప్రతిస్పందిస్తూ, చైనా కూడా అమెరికన్ వస్తువులపై అదే రేటుతో సుంకం విధిస్తున్నట్లు ప్రకటించింది. అయితే, ఈ సుంకాల యుద్ధ వాతావరణంలో హాంకాంగ్, షాంఘై స్టాక్ మార్కెట్లు క్షీణతను చూశాయి.

# చలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభ

## బీసీ ఉద్యమంలో నవశకం మన ఆలోచన సాధన సమితి

## బీసీల రాజ్యాధికారమే లక్ష్యం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 07 మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఎం ఏ ఎస్ ఎస్ అధ్యక్షతన 15-04-2025, సాయంత్రం 4 గంటలకు,నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే ఆవిర్భావ సభ ఉన్నందున యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో నాయకులు రమనగోని శంకర్ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్ ఆధ్వర్యంలో మన ఆలోచన సాధన సమితి ఎం ఏ ఎస్ ఎస్ వాల్ పోస్టర్స్, స్టిక్కర్స్ మరియు కరపత్రాలు, ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీసీ లు,రాజకీయంగా, ఆర్థికంగా,మరియు అన్ని రంగాలలో వెనుకకు నెట్టివేయడం జరిగింది అని, రాష్ట్రంలో సగభాగమైన కుల వృత్తుల మీద ఆధారపడిన బీసీ కులాలు, ఉనికి ప్రశ్నార్థకమైన భవిష్యత వెరిసి, మన ఆలోచన రూపంలో తెలంగాణ సమాజం ముందుకు వస్తుంది అని, సగటు మనిషి ప్రయాణం ఒక్క అడుగుతో మొదలవుతుంది అదే ఏప్రిల్ 15 హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో అడుగులో అడుగు వేసి మన ఆలోచన సాధన సమితి చైతన్యంతో బీసీ ఉద్యమంలో నవశకాన్ని ఆవిష్కరించుకుందాం అనీ తెలంగాణ సమాజం ముందుకు రావాలని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో మన



ఆలోచన వ్యవస్థాపక సభ్యులు గోద మల్లికార్జున్ గౌడ్, వడ్డేపల్లి దశరథ సాగర్, దుడుకు గోవర్ధన్ నేత, గట్టు మొగులయ్య, తెలంగాణ యాదవ సంఘం వైస్ ప్రెసిడెంట్ చిలకల శ్రీనివాస్ యాదవ్, జెల్ల రమేష్, ఉష్కాగుల నాగరాజు గౌడ్, గోద పెద్ద లింగస్వామి గౌడ్, జిట్టా జనార్ధన్ యాదవ్, మునుకుంట్ల శివ గౌడ్, రావుల శంకర్ రజక, రావుల మల్లేష్ రజక మరియు బీసీ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొనడం జరిగింది...

# శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంతుల ఉత్సవమూర్తుల చక్రస్నానంతో ఉత్సవలు ముగింపు.





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 07శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో 5వ తేదీ నుండి ప్రారంభమైన శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవ కార్యక్రమాలు నేటి ఉదయం శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంతుల ఉత్సవమూర్తుల చక్రస్నానంతో ఉత్సవ పరిసమాప్తి జరిగింది.ఈ కార్యక్రమం వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ మంత్రోచ్చారణల మధ్య దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి ధర్మకర్తలు,కంశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి గౌడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ గత 20 రోజులు నుండి పూర్తిస్థాయిలో దేవాలయ కమిటీ సభ్యులు కష్టపడి శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుటకు దాతల సహకారంతో పట్టణ ప్రముఖుల సహకారంతో నిర్వహించిన సందర్భంలో భక్తుల నుండి విశేష స్పందన అనుకున్న దానికంటే వేలాదిగా భక్తులు శ్రీ సీతారాముల కళ్యాణానికి రావడం చాలా సంతోషాన్నిచ్చిందని ముఖ్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులను ఆహ్వానించిన వెంటనే కార్యక్రమానికి రావడం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ తరపున దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడానికి ధన వస్తు రూపేన సహకరించిన దాతలు అందరికీ శ్రీ సీతారాముల ఆశీస్సులు ఉండాలని వారి కోరుకున్న కోరికలను నెరవేర్చాలని ఆ సీతారామచంద్రస్వామిని ప్రార్థిస్తూ దేవాలయ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము త్వరలోనే శ్రీ సీతారాముల ఒడిబియ్యం దేవాలయంలో ఉండడం జరుగుతుందని తెలియజేస్తున్నాము..

# తెలంగాణ ఉద్యమంలో నీ పాత్ర , నీ చరిత్ర ఏంది సుధీర్ రెడ్డి..?

**నేను తెలంగాణ ఉద్యమ పోరాటం చేస్తుంటే.. ఎక్కడ కబ్జాలు చేద్దామా అని చెరువులు, కుంటల చుట్టూ సుధీర్ రెడ్డి తిరిగాడు.**

**నువ్వు కార్పొరేటర్ పోటీ చేసినప్పుడు ఆస్తులు ఎన్ని...? ఇప్పుడు నీ ఆస్తులు ఎన్ని..?**

**అక్రమంగా సంపాదించి వేలకోట్ల కు ఎదిగావు..**



టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాస్కి గౌడ్ ధ్వజం ఎల్బీనగర్,7 ఏప్రిల్: తెలంగాణ ఉద్యమ సమయంలో నీ పాత్ర నీ చరిత్ర ఏమిటని.. ఉద్యమ సమయంలో ఎక్కడ కబ్జాలు పెడదామని చెరువులు, కుంటల చుట్టు తిరిగిన చరిత్ర ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దేనని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఆరోపించారు. హస్తినాపురం డివిజన్లోని జెడ్పి రోడ్డు చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గెలిపించిన కార్యకర్తలకు వెన్నుపోటు పొడిచి.. సుధీర్ రెడ్డి బీఆర్ఎస్ లోకి వెళ్లాడని గుర్తు చేశారు.నీవు కార్యకర్తలను అణగతొక్కావు. ఒక్కడినైనా కార్పొరేట్ గా గెలవనివ్వని చరిత్ర సుధీర్ రెడ్డిదని గుర్తు చేశారు.నియోజకవర్గ అభివృద్ధికి ఇటీవల నిధులు బాగా వచ్చాయని బిజెపి కార్పొరేటర్లు కూడా మంత్రి ముందు సంతోషం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిధులు ఇస్తూ ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి చేపడుతుందని,ఎల్బీనగర్ నియోజకవర్గం పై సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ప్రేమ ఉందని అందుకే కొడంగల్ మాదిరిగానే ఎల్బీనగర్ ను అభివృద్ధి చేయడానికి ఆయన నిధులు ఇస్తున్నారని మధు గౌడ్ గుర్తు చేశారు.జిహెచ్ఎంసి నిధులు గతంలో కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం కోసం ఖర్చు పెడితే.. తమ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇక్కడి అభివృద్ధికే జిహెచ్ఎంసి నిధులు విడుదల చేస్తుందని వెల్లడించారు.నేను అమెరికాలో ఉన్న నా భార్య, పిల్లలను చూడడానికి ఆరు నెలలకు ఒకసారి వెళ్తా..కానీ సుధీర్ రెడ్డి మాదిరిగా దుబాయ్ వెళ్లి పేకాటలు ఆడమని, మధ్యాహ్నమైందంటే సుధీర్ రెడ్డి క్లబ్బులలో పేకాటలు ఆడటం నిజం కాదని అన్నారు.ఎక్కడ చెరువులు కబ్జాలు పెట్టాలో పొద్దున్నే ఉదయం తిరుగుతూ చూసి మీలాగా అక్రమంగా సంపాదించడం తనకు తెలియదని, కష్టపడి న్యాయవాద వృత్తిలో ఆదాయం సమకూర్చుకుంటానని చెప్పారు. సుధీర్ రెడ్డి మోసం చేసిన తీరుతో ఎల్బీనగర్లో కాంగ్రెస్ కార్యకర్తలు కసితో ఉన్నారని, వారే సొంతంగా డబ్బులు ఖర్చు పెట్టుకుని మంత్రి శ్రీధర్ బాబు కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు అభినందించారు. రాజకీయాలను పక్కన పెట్టి అభివృద్ధిలో కలిసి వస్తే ఎవరినైనా స్వాగతిస్తాం...గెలుపోవటంతో సహజం.. 2014లో నువ్వు మూడో స్థానంలో పోయిన విషయం మర్చిపోయావా..? అని మధుయాష్కి గుర్తు చేశారు.చెల్లని 118 జీవో ఇచ్చి ప్రజలను మోసం చేసిన సుధీర్ రెడ్డి.. ఇంకా వారిని ఎన్ని రోజులు మోసం చేస్తావని ప్రశ్నించారు.మంత్రి ఆధ్వర్యంలో త్వరలో సెక్రటేరియట్లో సమావేశ నిర్వహించి జీవో 118 బాధితులకు న్యాయం చేస్తామని చెప్పారు.ముఖ్యమంత్రి తో మాట్లాడి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.నందనవనంలో వాంబే గృహాలను సుధీర్ రెడ్డి అనుచరులు కబ్జా చేశారని, అక్రమంగా ఉన్న వారిని అక్కడి నుంచి పంపిస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చినట్లు చెప్పారు.సోదరి హస్తినాపురం కార్పొరేటర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సుధీర్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని,ఇప్పటికే కేసు నమోదు అయినందున వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తుంది. యువ వికాసం పథకం ద్వారా నాలుగు లక్షల రూపాయలను అందిస్తుందని,అందరూ ఈ పథకాలను సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుజాత నాయక్, రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు మల్లేడ్డి రాంరెడ్డి, నరసింహారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెక్కిడి శివ చరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మిద్దెల జితేందర్, చంద్రశేఖర్ రెడ్డి, దేరింగ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ప్రమాణ స్వీకరణ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

మిర్యాలగూడ ఏప్రిల్ 7:- (వార్త మిర్రర్)హైదరాబాద్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర శాసనమండలికి ఎమ్మెల్యే కోటాలో ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారంకు హాజరై వారికీ పుష్పగుచ్చం అందచేసి కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మహబూబ్ అలీ, చిరుమరి కృష్ణయ్య? డి. స్కై ల్యాబ్ నాయక్, నూకల వేణుగోపాల్రెడ్డి, చిలుకూరు బాలు, నాగునాయక్, పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, సిద్ధునాయక్, చలపతిరావు, గాజుల శ్రీనివాస్, వేణుగోపాలరెడ్డి, మాలికంతరెడ్డి, కిరణ్, ఎస్కే జిందా, మున్సిపల్ మాజీ చైర్మన్ తిరునగరు భార్గవ్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎ.సలీం, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు ఎంఏ. ఆరిఫ్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి, పాదూరు ప్రసాద్, జలంధర్ రెడ్డి, రవినాయక్, ఎం.ఎ.సలీం, పొదిల వెంకన్న, ఉదయ్ భాస్కర్, నవాబ్, పరంగి సురేష్ శుభాకాంక్షలు తెలిపారు.



## ఎమ్మెల్సీ సత్యంను మర్యాదపూర్వ కలిసిన సిపిఐ నాయకులు.

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 07అణగారిన వర్గాల ఆశాజ్యోతి, కార్మిక కర్షకుల గొంతుక, సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి, నెలికంటి సత్యం,శాసనమండలి సభ్యులుగా నేడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శాసనమండలిలో ఎమ్మెల్సీ సత్యంను,సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ శాసనసభ్యులు పల్ల వెంకట్ రెడ్డి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నెలకొన్న సమస్యలపై శాసనమండలి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య. ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్ చౌటుప్పల మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి,పగిళ్ల మోహన్ రెడ్డి, టంగుటూరి రాములు,రండి నరసింహ, కొండూరు వెంకటేష్, పాసు అశోక్, తదితరులు పాల్గొన్నారు.